

‘స్పందన’ తాత్కాలికంగా రద్దు

కలెక్టరేట్, మార్చి 17: సాధారణ ఎన్నికలు-2024 కోడ్ అమలులో ఉన్నందున శ్రీకాకుళం నగరంలోని జడ్పీ సమావేశ మందిరంలో ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పూర్తి అయిన తరువాత స్పందన కార్యక్రమాన్ని మళ్లీ ఎప్పుడు నిర్వహిస్తామనే విషయాన్ని ప్రకటించస్తామన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని, సమస్యలపై వినతిపత్రాలు ఇచ్చేందుకు జిల్లా కేంద్రానికి రావద్దని కోరారు.

సమస్యల కేంద్రాలు

● మెళియాపుట్టి మండలం చాపర జిల్లా పరిషత్ పాఠశాలలో తుప్పల మధ్య ఉన్న ఈ మరుగుదొడ్లను చూశారా. నాడు-నేడు పథకం ద్వారా నిధులు మంజూరు చేసి నిర్మాణాలు జరిగినా బిల్లులు కాకపోవడంతో సగంలోనే పనులు వదిలేశారు. ఈ పాఠశాలలో సోమవారం నుంచి జరిగే పదో తరగతి పరీక్షలకు 224 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. అయితే కేంద్రంలో ప్రధానంగా మరుగుదొడ్లు లేక విద్యార్థులు ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంది. ప్రతి ఏడాది ఇదే సమస్య



● నేటి నుంచి పదో తరగతి పరీక్షలు
● హాజరుకానున్న 30,574 మంది విద్యార్థులు
● చాలా కేంద్రాల్లో కానరాని బెంచీలు, ఫ్యాన్లు



ఆమదాలవలస: గేటు పరీక్ష కేంద్రం

(మెళియాపుట్టి)

..ఇలా జిల్లాలోని చాలా పరీక్ష కేంద్రాల్లో అసౌకర్యాలు పట్టిపీడిస్తున్నాయి. ఫ్యాన్లు బాగుచేయలేదు. మరుగుదొడ్లను వినియోగంలోకి తేలేదు. చాలా దూరపు కేంద్రాలకు బస్సు సౌకర్యం కల్పించలేదు. దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతూ హాజరు కావాల్సిన పరిస్థితి నెలకొంది. అధికారులు అన్ని కేంద్రాలను ముందస్తుగా పరిశీలించి ఉంటే కొన్ని సమస్యలైనా పరిష్కారమయ్యేవని తల్లిదండ్రులు అంటున్నారు. జిల్లాలో సోమవారం నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నెల 30 వరకు ఈ పరీక్షలు జరగనున్నాయి. 145 కేంద్రాల్లో 30,574 మంది విద్యార్థులు రాయనున్నారు. పరీక్షల నిర్వహణకు 15 రూట్, 7 ఫ్లయింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేసినట్లు విద్యాశాఖ అధికారులు తెలుపుతున్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని ఇప్పటికే ప్రభుత్వం అధికారులను ఆదేశించింది.



● ఇక్కడ కనిపిస్తున్న మరుగుదొడ్లు మెళియాపుట్టి జిల్లాపరిషత్ పాఠశాలలోనివి. 151 మంది విద్యార్థులు ఇక్కడ పదో తరగతి పరీక్షలు రాయనున్నారు. కానీ, మూడు మరుగుదొడ్లే ఉన్నాయి. బెంచీలు సైతం లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడే పరిస్థితి కనిపిస్తుంది. ప్రతి ఏడాది బయట నుంచి అద్దెకు బెంచీలను తీసుకువచ్చి పరీక్ష కేంద్రంలో వేస్తున్నారు.

అయితే ప్రతి ఏడాది కొంతమంది ఉపాధ్యాయులు తమ సొంత డబ్బులతో పరీక్ష కేంద్రాల్లో ఫ్యాన్లు, లైట్లు, బెంచీలు, ఇతర ఏర్పాట్లు చేస్తున్నా ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కాకపోవటంతో వారు ఆందోళన చెందుతున్నారు. ప్రతి ఏడాది మెళియాపుట్టి జిల్లా పరిషత్ పాఠశాల కేంద్రానికి బయటనుంచి అద్దెకు బెంచీలను తీసుకువచ్చి గదుల్లో వేస్తున్నారు. కొంతమంది గ్రామస్థులే ఈ అద్దెను చెల్లిస్తున్నారు. లేదంటే సెంటర్ తరలిపోయే ప్రమాదం ఉందని, అందుకే ఖర్చులు భరిస్తున్నట్లు వారు చెబుతున్నారు. నాడు-నేడు పథకం బిల్లులు రాకపోవడంతో చాలా పాఠశాలల్లో తరగతి గదులతో పాటు మరుగుదొడ్ల నిర్మాణాలు ఆగిపోయాయి. అధికంగా జిల్లా పరిషత్ పాఠశాలల్లో సమస్యలు ఉన్నాయి. దూర ప్రాంతాల నుంచి విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు రావడానికి ఆర్టీసీ బస్సులు సైతం లేకపోవడంతో వారు ఇబ్బందులు పడే పరిస్థితులు కనిపిస్తున్నాయి. కొన్ని కేంద్రాల్లో ఫ్యాన్లు లేకపోవడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.

గేటు పాఠశాలలో ఫర్నిచర్ కొరత..

ఆమదాలవలస: పట్టణంలోని గేటు ప్రాంతంలో ఉన్న మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఫర్నిచర్ కొరత ఉంది. పదో తరగతి పరీక్ష కేంద్రంగా ఈ పాఠశాలను విద్యాశాఖాధికారులు ఎంపిక చేశారు. 240 మంది విద్యార్థులు ఈ కేంద్రంలో పరీక్ష రాయనున్నారు. అయితే, 100 బెంచీలే ఉండడంతో విద్యార్థులను ఎక్కడ కూర్చోబెడతారో తెలియని పరిస్థితి నెలకొంది.

విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూస్తాం..

పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటాం. బెంచీలు లేని కేంద్రాల్లో బయటనుంచి తీసుకువచ్చి ఏర్పాటు చేస్తున్నాం. కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు ఇప్పటికే కల్పించాం.

-మల్లారెడ్డి పద్మనాభం, మండల విద్యాశాఖ అధికారి-2, మెళియాపుట్టి



ఒక్కటైన 61 జంటలు

● నువ్వలరేవులో ముగిసిన సామూహిక వివాహ వేడుకలు

వజ్రపుకొత్తూరు, మార్చి 17: మండలంలోని నువ్వలరేవులో సాముహిక వివాహాల వేడుక ఆదివారం ఘనంగా ముగిసింది. ఒకే ముహూర్తానికి 61 జంటలు ఒక్కటయ్యాయి. నువ్వలరేవులో ఈ నెల 15న సాముహిక వివాహ వేడుకలు ప్రారంభమయ్యాయి. మూడురోజులు పాటు గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. ఊరంతా లైటింగ్‌లు, మైక్‌సెట్లు, బ్యాండు బాజాలతో సందడి నెలకొంది. ఎవరి ఇంటివద్ద చూసినా పెళ్లి హడావుడే కనిపించింది. శనివారం రాత్రి 1.55 గంటల ముహూర్తానికి 61 జంటలు ఒక్కటయ్యాయి. పెళ్లి వేడుకలు వధువు ఇంటివద్ద నిర్వహించడం నువ్వలరేవు కేవీటీల కులస్థుల సంప్రదాయం. శనివారం రాత్రి పెళ్లి తంతు ముగిసిన తరువాత ఆదివారం సాయంత్రం నూతన వధువులను కన్నవారు ఇచ్చిన కానుకలు, సారిసామగ్రితో అత్తవారి ఇళ్లకు బంధువులు, స్నేహితులు సాగనంపారు. దీంతో గ్రామం పెళ్లివారితో కళకళలాడింది.

‘కోడ్’ పట్టదా?

● తొలగించని వైసీపీ ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు ● ఎన్నికల కమిషన్ ఆదేశాలు బేఖాతరు

టెక్కలి/జలుమూరు/పాతపట్నం, మార్చి 17: ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినా జిల్లాలో చాలా ప్రాంతాల్లో వైసీపీకి చెందిన కటౌట్లు, ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లను అధికారులు ఇంకా తొలగించలేదు. ఆదివారం మధ్యాహ్నం 3గంటల లోపు రాజకీయ పార్టీలకు చెందిన కటౌట్లు, ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు తొలగించాలని, ప్రారంభోత్సవ శిలాఫలకాలు కనిపించకుండా పేపర్లు అంటించాలని, రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వేయాలని ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీచేసింది. అయితే, జిల్లాలో కొన్ని శాఖల అధికారుల్లో మాత్రం కదలిక లేదు. జలుమూరు సచివాలయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఫొటోతో ఉన్న హోర్డింగును ఇంకా తొలగించలేదు. జలుమూరు పీహెచ్‌సీ ప్రారంభోత్సవ శిలాఫలకం, లింగాలవలస జగనన్న ఇళ్ల కాలనీ ప్రారంభోత్సవ శిలాఫలకాలపై ఎలాంటి పేపర్లు అంటించలేదు. చల్లవానిపేట కూడలిలోని రాజకీయపార్టీల ఫ్లెక్సీలను తీయ లేదు. పాతపట్నం మండలంలోని కొరసవాడ, కాగువాడ, బూరగాం తదితర గ్రామాల్లో రాజకీయ నాయకులు ఫ్లెక్సీలను, పాతపట్నం ప్రధాన రహదారిపై కట్టిన వైసీపీ జెండా తోరణాలను తొలగించలేదు. టెక్కలిలోని జగతిమెట్ట జంక్షన్ సమీపంలో అధికార పార్టీ హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు కనిపిస్తున్నాయి. రిటర్నింగ్ అధికారి ఆదేశాల మేరకు ఈవోపీఆర్‌డీ మల్లేశ్వరరావు 35 మంది సిబ్బందితో ఆది వారం పట్టణంలో పలుచోట్ల హోర్డింగ్‌లు, కటౌట్లు తొలగించినప్పటికీ ఇంకా పలుచోట్ల కనిపిస్తున్నాయి. ఎన్నికల కమిషన్ ఆదేశాలు బేఖాతరు చేయడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయమై ఈవోపీఆర్‌డీ మాట్లాడుతూ.. ఆదివారం ఉదయం నుంచి పట్టణంలో పలు ప్రాంతాల్లో హోర్డింగ్‌లు, కటౌట్లు తొలగించామని, ఎక్కడైనా మిగిలిపోతే సోమవారం తొలగిస్తామని తెలిపారు.



చల్లవానిపేట కూడలిలో తొలగించని వైసీపీ నాయకుల ఫ్లెక్సీలు



టెక్కలి: జగతిమెట్ట సమీపంలో అధికార పార్టీ స్వాగత బోర్డు



పాతపట్నం: కొరసవాడ ప్రధాన రహదారిపై వైసీపీ జెండా తోరణాలు



జలుమూరు: లింగాలవలస వద్ద జగనన్న ఇళ్ల శిలాఫలకం

ఓటర్లను ప్రలోభ పెడితే కేసులు

● సభలు, సమావేశాలకు ముందస్తు అనుమతి తప్పనిసరి ● ఖర్చుల వివరాలకు ప్రత్యేక రిజిస్టరు

● స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణకు సహకరించాలి ● కలెక్టర్ మన్‌జీర్ జిలానీ సమూన్



మాట్లాడుతున్న కలెక్టర్ మన్‌జీర్ జిలానీ సమూన్

కలెక్టరేట్, మార్చి 17: ఓటర్లను ప్రలోభ పెట్టే వారిపై ఈసీఐ నిబంధనల మేరకు కేసులు నమోదు చేస్తామని, ఎన్నికల ఫిర్యాదులపై ప్రత్యేక కంట్రోల్ రూమ్ 24 గంటలు పనిచేస్తుందని కలెక్టర్ మన్‌జీర్ జిలానీ సమూన్ తెలిపారు. కలెక్టరేట్‌లో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులతో కలెక్టర్ ఆదివారం సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఎన్నికలను స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు చేస్తున్నామని, అందులో భాగంగానే రాజకీయ పార్టీలకు చెందిన బ్యానర్లు, పోస్టర్లు, కటౌట్లు, హోర్డింగులు, జెండాలు వంటివన్నీ తొలగిస్తున్నామని తెలిపారు. ఆయా పార్టీల నేతల విగ్రహాలు కనిపించకుండా వస్త్రాలతో కప్పి ఉంచుతామని చెప్పారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో రాజకీయ పార్టీలు చేయాల్సిన, చేయకూడని అంశాలను ఈ సందర్భంగా కలెక్టర్ వివరించారు. ‘పోటీ చేసే అభ్యర్థులు ప్రత్యేక బ్యాంకు ఖాతాను ప్రారంభించాలి. ప్రతీ ఖర్చు వివరాలను రిజిస్టరులో నమోదు చేయాలి. ఖర్చుల వివరాలపై అధికారికంగా షాడో రిజిస్టరును కూడా నిర్వహిస్తాం. ప్రచార కార్యక్రమాల్లో భాగంగా ముద్రించే కరపత్రాలు, పోస్టర్లు, ఫ్లెక్సీలు తదితర వాటికి ముందుస్తుగా మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ అనుమతి పొందాలి. ప్రింట్, ఎలక్ట్రానిక్ (సినిమా థియేటర్లు, కేబుల్ టీవీ నెట్‌వర్క్)మీడియా, సోషల్ మీడియాలో జారీ అయ్యే ఎన్నికల ప్రకటనలను రేట్ల ఆధారంగా అభ్యర్థి ఖర్చులో జమచేస్తాం. నామినేషన్ ముగిసే వరకు వ్యయ పరిశీలన బృందాలు తనిఖీలు నిర్వహిస్తాయి. ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వైలెన్స్ టీం, వీడియోగ్రఫీ టీంలు ఎప్పటికప్పుడు రికార్డు చేస్తాయి. అభ్యర్థులు నిర్వహించే ర్యాలీలు, బహిరంగ సభలు, సమావేశాలు, రోడ్‌షోలను రికార్డు చేసి ఎన్నికల సంఘం సూచించిన మేరకు ఖర్చులను రికార్డు చేస్తాం. అనుమతి తీసుకున్న వాహనాల కంటే ఎక్కువ వాహనాలు ఉన్నట్లయితే వాటి అనుమతి రద్దు చేస్తాం. ఒక అభ్యర్థి తీసుకున్న వాహనాన్ని వేరే అభ్యర్థి వినియోగించరాదు.

పటిష్ట ప్రణాళికలు సిద్ధం..

ఎన్నికల నిర్వహణకు పటిష్ట ప్రణాళిక సిద్ధం చేసుకున్నామని, దానిని తూ.చ. తప్పకుండా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల నోడల్, రిటర్నింగ్ అధికారులతో ఆదివారం నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. సి-విజిల్, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చు తదితర వివరాలను పర్యవేక్షించాలని ఎంసీసీ బృందాలు, ఖర్చుల మానిటరింగ్ కమిటీ నోడల్ అధికారులను ఆదేశించారు. కమ్యూనికేషన్ ప్లాన్, ఎలక్టోరల్ రోల్‌పై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని, రోజువారీ నివేదికలు చేరవేయడానికి ఎటువంటి అడ్డంకులు లేకుండా చూడాలని నోడల్ అధికారులకు సూచించారు. ఎఫ్ఎస్‌టీ బృందాలకు ఇప్పటికే వాహనాలు సమకూర్చామని, వాటికి జీపీఎస్ అమర్చినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జేసీ ఎం.నవీన్, సహాయ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, డీఆర్వో ఎం.గణపతిరావు, సమాచార పౌర సంబంధాల అధికారి చెన్నకేశవరావు, ఆర్డీవోలు రంగయ్య, భరత్ నాయక్, ఐసీడీఎస్ పీడీ శాంతిశ్రీ, జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ రాణీ మోహన్, సీపీవో ప్రసన్నలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

కట్టుదిట్టంగా ఎన్నికల నియమావళి..

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఆదివారం వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ఎన్నికల విధుల్లో ప్రభుత్వ ఉద్యోగులు మాత్రమే ఉండాలని స్పష్టం చేశారు. ప్రధాన ఫిర్యాదులపై 24 గంటల్లో తీసుకున్న చర్యలు, వాటి స్థితి నివేదికలను ఎప్పటికప్పుడు తెలయజే యాలన్నారు. రోజువారీ నివేదికలైన బి-8, బి-10, బి-11, ఎంసీసీ 1-1, 1-2, ఎంసీసీ 11 నివేదికలను ఎప్పటికప్పుడు చేరవేయడానికి పటిష్ట యంత్రాంగం సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.

రాజకీయ వేదికగా ఆత్మీయ సభ

● ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు
● పరిశీలించిన అధికారులు



ఆత్మీయ సభ వేదిక

పొందూరు, మార్చి 17: ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తూ ఓ పాఠశాలలో ఆత్మీయ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమం రాజకీయ వేదికగా మారడంతో ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు అందింది. దీంతో అధికారులు వచ్చి పరిశీలించారు. పొందూరు మండలం తోలాపి పాఠశాల ప్రాంగణంలో ఆదివారం ఉదయం 11.30 గంటల సమయంలో రాష్ట్ర కాళింగ కార్పొరేషన్ ఛైర్మన్ దుంపల రామారావు ఆత్మీయ సభ జరిగింది. ఆమదాలవలస వైసీపీ అభ్యర్థి తమ్మినేని సీతారాం, ఎంపీ అభ్యర్థి పేరాడ్ తిలక్, హాజరై రాజకీయ ప్రసంగాలు చేశారు. సమావేశ ప్రాంగణంలో ముఖ్యమంత్రి, మంత్రులు, వైసీపీ నాయకులతో కూడిన బ్యానర్లు, కటౌట్లు ఏర్పాటు చేశారు. దీంతో కొంతమంది గ్రామస్థులు ఎస్ఐకు, తహసీల్దార్‌కు, ఎంసీసీ అధికారులకు, ఎన్నికల స్క్వాడ్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో అధికారులు వచ్చి విచారణ చేపట్టారు. అప్పటికే ఆత్మీయ సభ ముగిసింది. బ్యానర్లు, కటౌట్లు తొలగించేశారు. ఈ దృశ్యాలు సామాజిక మాధ్యమంలో వైరల్ కావడంతో అధికారులు ఈ కోణంలోనూ విచారణ జరిపారు. ఈ సమావేశంలో కొంత మంది రాజకీయ నాయకులు రాజకీయ ప్రసంగాలు చేసినట్లు ఎన్నికల అధికారులు తహసీల్దార్ ఎం.పాల్‌కిరణ్, ఎంపీడీవో సీహెచ్ సూర్యనారాయణ, ఎస్ఐ వై.రవికుమార్‌లు గుర్తించారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వ సంస్థలు, కార్యాలయాల్లో రాజకీయ పార్టీలు సభలు నిర్వహించ కూడదు. దీనికి విరుద్ధంగా తోలాపిలో ఆత్మీయ సభ నిర్వహించినట్లు గుర్తించారు. నివేదికను ఆర్‌వోకు, ఎన్నికల కమిషన్‌కు నివేదించనున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

ఘనంగా జామి ఎల్లమ్మ జాతర



అమ్మవారిని దర్శించుకునేందుకు వెళ్తున్న భక్తులు



జామిఎల్లమ్మ అమ్మవారు

పలాస, మార్చి 17: పలాస ఎల్లమ్మవీధిలో కొలువైన జామి ఎల్లమ్మ జాతరను ఆదివారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. పడి (బియ్యం, వేప ఆకులు) మూటకట్టి ఆలయంపైకి విసిరి మొక్కులు చెల్లించారు. కాశీబుగ్గ పోలీసుల ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు. ఆర్టీసీ కాంప్లెక్స్, ఇందిరాచౌక్ వద్ద ట్రాఫిక్ నిలిచిపోకుండా చర్యలు చేపట్టారు. స్థానిక జీడిపప్పు వ్యాపార సంఘం ఆధ్వర్యంలో ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. లయన్స్‌క్లబ్ వనిత ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించారు. అనేక స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు భక్తుల సేవలో తరించాయి.



శ్రీకాకుళం ప్రభుత్వ ఉన్నత పాఠశాల కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న జేసీ నవీన్

ప్రశాంతంగా గ్రూప్-1 పరీక్షలు

● కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్, జేసీ

గుజరాతీపేట, మార్చి 17: జిల్లాలో ఆదివారం గ్రూప్-1 పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. 18 కేంద్రాల్లో జరిగిన ఈ పరీక్షలకు 63.85 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. శ్రీకాకుళం నగరంతోపాటు ఎచ్చెర్ల, మునసబుపేట గురజాడ, టెక్కలి ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలల కేంద్రాలుగా పరీక్షలు నిర్వహించారు. 6,403 మంది అభ్యర్థులకు గాను పేపర్-1కు 4,124 మంది, పేపర్-2కు 4,088 మంది హాజరయ్యారు. శ్రీకాకుళం నగరంలోని శ్రీ చైతన్య స్కూల్ పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ మన్‌జీర్ జిలానీ సమూన్ తనిఖీ చేశారు. అభ్యర్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. గ్రూప్-1 పరీక్షలకు సమన్వయ అధికారిగా వ్యవహరిస్తున్న జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు. రోల్‌నెంబర్ ప్రకారం సిటింగ్ ఏర్పాట్లు అంశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. చీఫ్ సూపరింటెండెంట్ గోవిందరావు పాల్గొన్నారు.

నీటికి కటకట



రెండు కిలోమీటర్ల దూరం నుంచి తాగునీటిని తీసుకువస్తున్న ఎగువ చింతలపోలూరు గ్రామస్థులు

చిత్రాలను చూస్తున్నారుగా.. తాగునీటికి ఆ గ్రామస్థులు ఎంత ఇబ్బంది పడుతున్నారో.. గ్రామాల్లో బోరుబావులున్నా అడుగంటడంతో గిరిజనులు ఇక్కట్లకు గురవుతున్నారు. ఇదీ దీనబంధుపురం పంచాయతీ ఎగువచింతలపోలూరు గ్రామంలోని పరిస్థితి.. జల్‌జీవన్ పథకంలో కొళాయిలు ఏర్పాటు చేసినా మోటార్‌లు అమర్చకపోవడంతో గ్రామస్థులు తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రానైట్ పరిశ్రమ వద్దకు వెళ్లి నీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. గతంలో టీడీపీ ప్రభుత్వంలో సోలార్ పథకాలు ఏర్పాటు చేసినా వాటికి మరమ్మతులు చేపట్టకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. వేసవి ప్రారంభంలోనే ఈ పరిస్థితి ఉంటే రానున్న రోజుల్లో తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగుచర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

-మెళియాపుట్టి



గ్రానైట్ పరిశ్రమ వద్ద నీటిని పట్టుకుంటున్న గిరిజనులు

టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి విజయానికి సహకరించండి

సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి విజయానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని టీడీపీ నేతలు కోరారు. ఆదివారం జిల్లాలోని పలు గ్రామాల్లో పర్యటించి మేనిఫెస్టోపై ప్రజలకు అవగాహన కలిగించారు. సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలు పంపిణీ చేసి ప్రచారం చేశారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున టీడీపీ క్యాడర్ పాల్గొంది.





టెక్కలి: శ్యామసుందరాపురం, నందిగాం: ఆకుల రఘునాథపురంలో సూపర్‌సిక్స్ పథకాలపై అవగాహన కల్పిస్తున్న నేతలు

వైసీపీకి ఇవే చివరి ఎన్నికలు

టెక్కలి: రానున్న ఎన్నికల్లో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి విజయానికి ఓటర్లు సహకరించాలని టీడీపీ మండల అధ్యక్షుడు బగాది శేషగిరి అన్నారు. ఆదివారం శ్యామ సుందరా పురంలో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించారు. వైసీపీకి ఇవే చివరి ఎన్నికలని, ప్రజలు వైసీపీని భూ స్థాపితం చేయడం ఖాయమన్నారు. కార్యక్రమంలో నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ అభ్యర్థి విజయానికి కృషి

పోలాకి: నరసన్నపేట నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బగ్గు రమణ మూర్తి విజయానికి సమష్టిగా కృషి చేస్తామని టీడీపీ మండల అధ్యక్షుడు ఎంపీ నాయులు అన్నారు. ఆదివారం క్యాడర్‌తో కలిసి పోలాకి, అంపలాం గ్రామాల్లో పర్యటించారు. గ్రామ స్థులతో మాట్లాడుతూ.. టీడీపీ విజయానికి సహకరించాలని కోరారు. కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పనిచేసి టీడీపీ ప్రభుత్వ ఏర్పాటుకు పాటుపడాలన్నారు. కార్యక్రమంలో నేతలు బైరి భాస్కరరావు, ఘైలపల్లి త్రినాథ్, రమణమూర్తి, రాంబాబు, యందవ హరికృష్ణ, నల్లాన వెంకునాయుడు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే అర్హులందరికీ పథకాలు

నందిగాం: ప్రజలకు మెరుగైన సంక్షేమ పథకాలు అమలుచేసేది టీడీపీయేనని, రానున్న ఎన్నికల్లో అండగా నిలవాలని పార్టీ నాయకులు కోరారు. ఆదివారం మొండ్రాయివలస పరిధి ఆకులరఘునాథపురం, సుబ్బమ్మపేట గ్రామాల్లో సూపర్‌సిక్స్ పథకాలపై ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందించి పథకాలను వివరించారు. కార్యక్రమంలో నేతలు పి.అజయ్‌కుమార్, ఎం.బాలకృష్ణ, బి.గిరిబాబు, బి.ఉమాపతి, ఎం.పద్మావతి, కె.విశనాథం, జి.వైకుంఠం, ఎ.వెంకటేశం, కె.తాతారావు తదితరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్‌తో భవిష్యత్

ఇచ్ఛాపురం: సూపర్‌సిక్స్ పథకాలతో ప్రజలకు భవిష్యత్ ఉంటుందని టీడీపీ రాష్ట్ర బీసీ రెడ్డిక సాధికార సమితి కన్వీనర్, 12వ వార్డు ఇన్‌చార్జి కొండా శంకరరెడ్డి తెలిపారు. ఆదివారం మునిసిపాలిటీ లోని 12వ వార్డులో సూపర్‌సిక్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు లోపింటి తారకేష్‌రెడ్డి, ఉప్పాడ మోహన్‌రెడ్డి, తిప్పన మోహన్‌రెడ్డి, అనపాన కురేషమ్మ, కొండా పార్వతి, దాసరి కురేష్ లండ కోకిలమ్మ, బడే జేజమ్మ పాల్గొన్నారు. ● **కంచిలి:** బూరగాంలో టీడీపీ నాయకులు సూపర్‌సిక్స్ పథకాలను వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ బొడ్డు ఈశ్వరి, అప్పారావు, మాదిన రామారావు పాల్గొన్నారు.



పోలాకి: మాట్లాడుతున్న టీడీపీ మండల అధ్యక్షుడు ఎంపీ నాయుడు





ఇచ్ఛాపురం, కంచిలి: బూరగాం గ్రామంలో సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలు అందజేస్తున్న నాయకులు

ఎల్లమ్మ జాతరకు పోటెత్తిన భక్తజనం

- మొక్కులు చెల్లించుకుని...
- సాంస్కృతిక కార్యక్రమాలతో ఆలయాల్లో సందడి

వజ్రపుకొత్తూరు/సంతబొమ్మాళి/హిరమండలం/కొత్తూరు/హరిపురం/పాతపట్నం/ఎల్ఎన్‌పేట/సోంపేట/కంచిలి/ఇచ్ఛాపురం: జామి ఎల్లమ్మ జాతర ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎల్లమ్మతల్లి ఆలయాలను వేలాది మంది సందర్శించి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. తెల్లవారుజాము నుంచి సాయంత్రం వరకు ఆలయాల వద్ద సందడి నెలకొంది. వచ్చిన భక్తులకు ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ ఉత్స వాలు మూడు రోజుల పాటు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. వజ్రపు కొత్తూరు మండలం బైపల్లి, అక్కుపల్లి గ్రామాల్లో డొంక, దుమ్ము వంశీయుల తోటల్లోని ఎల్లమ్మ ఆలయానికి భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించు కున్నారు. సంతబొమ్మాళి మండలం మేఘవరం పంచాయతీ బంజీరు తోటలో జామి ఎల్లమ్మ జాతర వైభవంగా సాగింది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు ఏర్పాటు చేశారు. హిరమండలంలో సిర్లి పోతన్న, ఎల్లమ్మ జాతరను ఘనంగా నిర్వహించారు. వేలాది మంది భక్తులు దర్శించు కుని ప్రత్యేక పూజలు చేశారు. ముడుపులు సమర్పించుకున్నారు. రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. మూడు రోజుల పాటు వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు ప్రకటించారు. కొత్తూరు మండ లం నివగాంలో ఎల్లమ్మ జాతర కన్నుల పండువగా నిర్వహించారు. మందస మండలం గోపాలపురం, పాతపట్నం మండలం కొరసవాడ, ఎల్ఎన్‌పేట మండలం మిరియాపల్లిలో ఎల్లమ్మ తల్లిని వందలాది మంది భక్తులు దర్శిం చుకున్నారు. సోంపేట, కవిటి మండలం కవిటి, కొమ్ముపుట్టుగ, కొత్తపాలెం, రాజపురం, కుసుంపురం, సరుబుజ్జిలి మండలం వీరభద్రాపురం, ఇచ్ఛాపురం బెల్లుపడ గ్రామాల్లో ఎల్లమ్మను భక్తులు దర్శించుకున్నారు. ● **కంచిలి:** జాడుపూడిలో ఎల్లమ్మ జాతర ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే బెందాళం అశోక్ ఎల్లమ్మను దర్శించుకొని పూజలు చేశారు. నాయకులు బంగారు కురయ్య, చిన్నబాబురెడ్డి, జయరాం, సురేష్ పాల్గొన్నారు.



వజ్రపుకొత్తూరు: ఎల్లమ్మ తల్లికి పూజలు చేస్తున్న భక్తులు



కంచిలి: జాడుపూడిలో ఎల్లమ్మను దర్శించుకుంటున్న ఎమ్మెల్యే అశోక్



హిరమండలం: ఎల్లమ్మ, పోతన్నలను దర్శించుకుంటున్న భక్తులు



ఇచ్ఛాపురం: ఎల్లమ్మ పుట్ట వద్ద పూజలు చేస్తున్న భక్తులు



సోంపేట: అమ్మవారిని దర్శించుకునేందుకు క్యూలైన్లో ఉన్న భక్తులు



సరుబుజ్జిలి: శిర్లి పోతన్న జాతరకు వచ్చిన భక్తులు



కవిటిలో పూజలందుకుంటున్న ఎల్లమ్మ



సంతబొమ్మాళి: జామి జాతరకు పోటెత్తిన భక్తులు



కొత్తూరు: ఎల్లమ్మను దర్శించుకుంటున్న భక్తులు



పాతపట్నం: కొరసవాడ ఎల్లమ్మ గుడి ఎదుట భక్తుల బారులు



ఎల్ఎన్‌పేట: మిరియాపల్లిలో ఎల్లమ్మకు పూజలు చేస్తున్న భక్తులు

టెక్కలిలో ఎన్నికల కంట్రోల్ రూం ఏర్పాటు

టెక్కలి: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి టెక్కలిలో కంట్రోల్ రూం, కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు టెక్కలి అసెంబ్లీ ఆర్వో, సబ్ కలెక్టర్ నూరుల్ కమర్ తెలిపారు. ఎన్నికలకు సంబంధించి ఎటువంటి ఫిర్యాదులున్నా 90637 47578 నెంబరులో ఫిర్యాదు చేయ వచ్చన్నారు. తప్పుడు ఫిర్యాదులు చేసినట్లయితే చర్యలు తీసుకుంటామన్నారు.

కంకర అక్రమ తవ్వకాలను నిలుపుదల చేయండి

పలాసరూరల్: బ్రాహ్మణతర్లా తాళ్లచెరువులో రాత్రిపూట అక్రమంగా కంకర తవ్వకాలు చేపడుతున్నారని, దీనిని నిలుపుదల చేయాలని టీడీపీ గ్రామకమిటీ ప్రధాన కార్యదర్శి వడ్డి యాదగిరి, నాయకులు పొందర సింహాచలం, కొవ్వూరు డిల్లీతో పాటు పలువురు గ్రామస్థులు కోరారు. ఎక్స్‌కవేటర్ సాయంతో తవ్వకాలు చేపడుతుండడంతో శబ్దకాలుష్యం ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తంచేశారు. దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

చిలకలూరిపేట సభకు టీడీపీ నేతలు

కొత్తూరు/హిరమండలం: చిలకలూరిపేటలోని ఆదివారం జరిగిన టీడీపీ, జనసేన, బీజేపీ బహిరంగ సభకు పాతపట్నం, మాజీ ఎమ్మెల్యేలు కలమట వెంకటరమణమూర్తి, బగ్గు రమణ మూర్తి, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు తదితరులు హాజరయ్యారు. పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సామూహిక ఉపనయనాలు

నరసన్నపేట: పట్టణంలోని వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఆదివారం కళింగ కోమట్ల సంఘం ఆధ్వర్యంలో 156 మందికి సామూహిక ఉపనయనాలు నిర్వహించారు. వేద పండితులు సుబ్రమణ్య శర్మ ఆధ్వర్యంలో ముందుగా గణేష్ పూజ నిర్వహించి సంప్రదాయ పద్ధతిలో ఉపనయనాలు చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పొట్నూరు చినవీరభద్ర స్వామి, సాయి, రామేశ్వర గుప్త, నీలం తదితరలు పాల్గొన్నారు.



సామూహిక ఉపనయనాలు నిర్వహిస్తున్న దృశ్యం

సచివాలయ సిబ్బందికి షోకాజ్ నోటీసులు

టెక్కలి, మార్చి 17: ఎన్నికల విధుల్లో భాగంగా మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అమలుకు సంబంధించి పలువురు సచివాలయ సిబ్బంది విధులకు గైర్హాజరైనందున వారికి షోకాజ్ నోటీసులు జారీచేసినట్లు ఎంపీడీవో కె.విజయలక్ష్మి తెలిపారు. టెక్కలి పట్టణంలోని ఐదు సచివా లయాల్లో ఎన్నికల విధులకు హాజరు కాలేదని, సచివాలయాల తలుపులు కూడా తెరవలేదని, అందువల్ల ఎన్నికల నిబంధనల మేరకు ఎందుకు చర్యలు తీసుకోకూడదో 24 గంటల్లో సమా ధానం చెప్పాలని ఆ షోకాజ్ నోటీసులో పేర్కొన్నారు. అలాగే 26 పంచాయతీల్లో కూడా జెండాలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు, ఫొటోలు తొలగించ లేదని, దీంతో ఆయా సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యంపై ఎన్నికల అధికారికి నివేదించామన్నారు. ఇదిలా ఉండగా పలు సచివాలయా లను రిటర్నింగ్ అధికారి నూరుల్ కమర్ స్వయంగా పరిశీలించి అసహనం వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం 9 గంటల్లోగా పూర్తిస్థాయిలో ఫ్లెక్సీలు, బ్యానర్లు,తొలగించాలని, లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.



హరిపురంలో మార్చ్‌ఫాస్ట్ చేస్తున్న పోలీసులు

సమస్యాత్మక గ్రామాల్లో పటిష్ఠ భద్రత

హరిపురం: మందస మండలంలోని సమస్యాత్మక గ్రామాల్లో పటిష్ఠ భద్రత ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్ఐ అనిల్ కుమార్ తెలిపారు. మందస, హరిపురం, సువర్ణాపురం గ్రామాల్లో ఆదివారం సెంట్రల్ ఫోర్స్‌తో కలిసి మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంద న్నారు. ఎన్నికలప్రవర్తనా నియమావళి ఉల్లంఘన, గొడవలు, కొట్లాటలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సహకరించాలని కోరారు.

గున్నయ్యకు ఘన నివాళి

నందిగాం: టీడీపీ సీనియర్ నాయకుడు, దేవుపురం మాజీ సర్పంచ్ శిష్టు గున్నయ్యకు ఆదివారం ఘన నివాళులర్పించారు. కొండ తెంబూరులో ఆదివారం ఆయన భౌతికకాయంపై టీడీపీ పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. కార్యక్రమంలో నేతలు పి.అజయ్‌కుమార్, ఎం.బాలకృష్ణ, ఎ.సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా పద్మావతి

మెళియాపుట్టి: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా పైడి పద్మావతి బాధ్యతలు చేపట్టారు. ఈమె పొందూరు జూనియర్ కళాశాలలో సివిక్స్ అధ్యాపకురాలిగా పని చేస్తూ పదోన్నతిపై ఇక్కడికి వచ్చారు.

భక్తిభావం కలిగి ఉండాలి

ఎల్.ఎన్.పేట: ప్రతి ఒక్కరు భక్తిభావం కలిగి ఉండాలని సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షుడు ఎన్ని లింగరాజు అన్నారు. లక్ష్మీనర్సుపేటలో నిర్మించిన నూతన మందిరాన్ని ఆదివారం ప్రారంభించారు. సత్యసాయి చిత్రపటాన్ని పల్లకిలో పెట్టి ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దైవత్వంతోనే భక్తిభావం కలిగి ఎలాంటి అల్లర్లు లేకుండా ప్రశాంతమైన జీవితాన్ని గడిపేందుకు అవకాశం కలుగుతుందన్నారు. అనంతరం పదో తరగతి పరీక్షలు రాయనున్న 40మంది కేజీబీవీ విద్యార్థినులకు కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మందిర నిర్మాణ దాతలు ఎం.షన్ముఖరావు, ద్రాక్షాయిని, ఎస్వీ గురుప్రసాద్, పి.తాతయ్యలు, అరుణ, ఎం.రవీంద్రబాబు, ఎ.నారాయణరావు, కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.అంబిక తదితరులు పాల్గొన్నారు.




తొడగొడుతున్న యువతి..


పల్నాడు జిల్లా బొప్పూడి ప్రజాగళం సభకు హాజరైన జనం


ప్రజాగళం సభలో ప్రసంగిస్తున్న చంద్రబాబు, మోదీ, పవన్



ప్రజాగళం సభకు వస్తున్న అమరావతి మహిళలు

ప్రజాగళం.. ప్రభంజనం

జనం జనం ప్రభంజనం.. బొప్పూడి ప్రజాగళం జనసంద్రమైంది. ఆదివారం భానుడు భగభగ మండిస్తున్నా తగ్గేదిలేదన్నట్లుగా తరలివచ్చిన అశేష జనం హర్షాతిరేకాలతో బొప్పూడి సభా ప్రాంగణం దద్దరిల్లింది. బొప్పూడికి ఇటు చిలకలూరిపేట, అటు మార్టూరు వరకు 16వ నెంబరు జాతీయ రహదారి జనంతో నిండిపోయింది. యువకులు వృద్ధులు, మహిళలు పిల్లలు అన్న తేడా లేకుండా అన్ని వర్గాల వారు కూటమి జెండాలు చేబూని బొప్పూడి వైపు కదలిరావడంతో జాతీయ రహదారిపై జన సునామీ ఆవిష్కృతమైంది. చలో బొప్పూడి అంటూ కార్యకర్తలు, నేతలు, అభిమానులు ఒక ప్రవాహంలా తరలిరావడంతో మధ్యాహ్నం మూడు గంటలకే సభా ప్రాంగణం మొత్తం జనంతో కిటకిటలాడింది. జనసునామీని చూసిన అధినేతలు ఆనందపరవశులయ్యారు. మోదీ అయితే చంద్రబాబును ప్రత్యేకంగా అభినందించారు. బొప్పూడి వేదికగా త్రిమూర్తులైన ప్రధాని నరేంద్రమోదీ, టీడీపీ, జనసేన అధి నేతలు చంద్రబాబు, పవన్‌కల్యాణ్ ఎన్నికల శంఖారావం పూరించారు. అభివృద్ధి లేక అప్పులు.. దోపిడీ దాష్టీకాలు.. అవినీతి అప్రజాస్వామిక పాలనను అంతం పలకాలని నేతలు పిలిపిచ్చారు. జెండాలు వేరైనా అజెండా ఒకటేనని.. అభివృద్ధి, సంక్షేమం, ప్రజాస్వామ్య పరిరక్షణ కావాలంటే కూటమికి ఓటేసి ఆశలు, ఆకాంక్షలు, సాకారం చేసుకోవాలని సందేశమిచ్చారు.

- చిలకలూరిపేట




ప్రజాగళం సభలో మూడు పార్టీల అభిమానులు




ఉత్సాహంగా యువతులు..


జానపదుల నృత్యాలు..


బాబు,పవన్, పురంధేశ్వరి అభివాదం...


మోదీతో బాబు మాటామంతీ..


మహిళలు, కార్యకర్తల ఉత్సాహం...



వత్సవలసలో రాజమ్మ యాత్ర


రాజమ్మ దర్శనానికి తరలి వచ్చిన భక్తులు

గార: ప్రసిద్ధ వత్సవలసలో రాజమ్మ యాత్ర ఆదివారం వైభవంగా జరిగింది. వివిధ ప్రాంతాలు నుంచి వచ్చిన భక్తులు రాజమ్మను దర్శించుకుని పూజలు నిర్వహించారు. చాలా మంది భక్తులు శనివారం రాత్రికి వత్సవలస చేరుకొని ఆదివారం ఉదయం సముద్ర స్నానాలు ఆచరించి రాజమ్మను దర్శించి ముడుపులు చెల్లించుకున్నారు. సీఐ సన్యాసినాయుడు, గార ఎస్ఐ కె.కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. తిరుగు ప్రయాణంలో భక్తులు శ్రీకూర్మంలో కూర్మనాథుని కూడా దర్శించుకున్నారు.

ఆదిత్యునికి రూ.లక్ష విరాళం


విరాళాన్ని అందిస్తున్న భక్తులు

అరసవల్లి: ఆరోగ్యప్రదాత అరసవల్లి సూర్యనారాయణ స్వామివారిని విశాఖ పట్టణానికి చెందిన ఆకుల అప్పలసూరి, అన్నపూర్ణ దంపతులు ఆదివారం దర్శించుకున్నారు. అనంతరం స్వామివారి శాశ్వత అన్నదాన కార్యక్రమానికి లక్ష రూపాయల చెక్కును ఆలయ ఈవో ఎస్.చంద్రశేఖర్‌కు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ జూనియర్ అసిస్టెంట్ బీఎస్ చక్రవర్తి, అర్చకులు నేతింటి హరిబాబు తదితరులు పాల్గొన్నారు. కాగా ఆదివారం ఒక్క రోజు స్వామివారికి రూ.5,83,096 ఆదాయం లభించింది. ఇందులో టిక్కెట్ల అమ్మకం ద్వారా రూ.3,02,300, విరాళాల ద్వారా రూ.88,790, ప్రసాదాలు అమ్మకం ద్వారా రూ.1,92,006 లభించినట్టు ఆలయ ఈవో చంద్రశేఖర్ తెలిపారు.

సందడిగా రామాలయ ప్రారంభోత్సవం

జి.సిగడాం: రామాలయ ప్రారంభోత్సం ఆదివారంతో సందడిగా ముగిశాయి. నిద్దాం గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయ ప్రారంభోత్సవ కార్యక్రమాలు మూడు రోజల కిందట చేపట్టారు. ఈ సందర్భంగా సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ శిఖరంపైన పూర్ణకుంబాన్ని ప్రతిష్ఠింపజేశారు. గ్రామ, పరిసర గ్రామాల నుంచి వందలాది మంది భక్తులు పాల్గొని స్వామివారికి పసుపు, కుంకుమ, ముర్రాటలు చెల్లించుకొని మొక్కుకున్నారు. పూజలు ముగింపు సందర్భంగా వేలాద మంది భక్తులకు అన్నసమారాధన ఏర్పాటు చేశారు.


పూజల్లో పాల్గొన్న భక్తులు


జి.సిగడాం: గేదెలపేటలో అధికార పార్టీ స్టిక్కర్‌లను తొలగిస్తున్న దృశ్యం


గార: తోణంగి ఆర్‌బీకే వద్ద వైఎస్ఆర్ విగ్రహానికి..

ఫ్లెక్సీల తొలగింపు.. విగ్రహాలకు ముసుగులు

ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో ఆదివారం జిల్లా వ్యాప్తంగా రాజకీయ నాయకులు, ప్రముఖల విగ్రహాలకు అధికారులు ముసుగులు వేశారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన ఫ్లెక్సీలు, బ్యానర్లు తొలగించారు. ఎక్కడా ఎటువంటి ప్రచార హోర్డింగ్‌లు లేకుండా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుంది.

- ఆంధ్రజ్యోతి బృందం


వజ్రపుకొత్తూరు: అక్కుపల్లి కూడలిలోని ఎన్టీఆర్ విగ్రహానికి వేసిన ముసుగు


నరసన్న పేట: నాయకుల విగ్రహాలకు ముసుగులు వేస్తున్న పంచాయతీ సిబ్బంది


గార: ఫ్లెక్సీలను తొలగిస్తున్న దృశ్యం


ఇచ్ఛాపురం: విగ్రహానికి ముసుగులు వేస్తున్న దృశ్యం


నందిగాం: నందిగాంలో పోస్టర్లను తొలగిస్తున్న కార్మికులు


పోలాకి: మండల పరిషత్ ప్రాంగణంలో ఉన్న ఫ్లెక్సీని తొలగిస్తున్న సిబ్బంది

స్మారకోపన్యాసం జయప్రదం చేయండి

గుజరాతీపేట: విద్యారంగం లౌకిక భావ జాలం అనే అంశంపై ఈ నెల 24వ తేదీన నిర్వహించనున్న ఏపీఎస్ స్మారకోపాన్యాసం జయప్రదం చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.కిషోర్ కుమార్ తెలిపారు. స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో ఆదివారం జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యూటీఎఫ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అప్పారి వెంకటస్వామి 24వ వ ర్థంతి సందర్భంగా నిర్వహించనున్న కార్యక్రమాన్ని జయ ప్రదం చేయాలన్నారు. కౌన్సిలింగ్ విధానానికి తూట్లు పొడిచే సిఫార్సు బదిలీలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు లండ బాబురావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షులు ఎ.వైకుంఠరావు, సహాధ్యాక్షులు కె.దాలయ్య, ధనలక్ష్మి, జిల్లా కార్యదర్శులు హెచ్.అన్నాజీరావు, బి.శంకరరావు, టీవీటీ భాస్కరరావు, జి.సురేష్, జి.మాధవరావు, జి.శారద, పి.మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న యూటీఎఫ్ నాయకులు

భగీరథపురంలో రక్తదాన శిబిరం

ఎచ్చెర్ల: భగీరథపు రంలో ఆదివారం హరి మహదేవ్ హెల్ప్ ఫౌండేషన్, శ్రీకాకుళం రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 50 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధి తంగి హరికృష్ణ, గ్రామస్థులు పాల్గొన్నారు.


రక్తదాన చేసిన యువతకు సర్టిఫికెట్లు అందిస్తున్న దృశ్యం

గేట్‌లో సత్తాచాటిన ఆవేటి బలరాంపురం వాసి

ఇచ్ఛాపురం: తులసిగాం పంచాయతీ ఆవేటి బలరాంపురంలోని నిరుపేద రైతు కుటుంబానికి చెందిన ఎ.నీలాద్రి గేట్‌లో సత్తాచాటాడు. ఈమేరకు ఆల్‌ఇండియాస్థాయిలో 343వ ర్యాంక్ సాధించా డు. వ్యవసాయ కుటుంబానికి చెందిన నీలాద్రి అత్యుత్తమ ర్యాంక్ సాధించటంపై పలువురు గ్రామస్థులు అభినందించారు.

నీలాద్రి →


కలిసికట్టుగా పనిచేయాలి

ఇచ్ఛాపురం: రానున్న ఎన్నికలు పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ కోరారు. ఆదివారం ఇచ్ఛాపురం పట్టణ పరిధిలో గల వైపీపీ కార్యాలయంలో మున్సిపాల్టీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, ప్రకాష్‌రావుపట్నాయక్, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.